
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
3 డిసెంబర్ 2025
Follow :





GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

From
The Deputy Commissioner,
Circle-20, Serilingampally,
SLPZ Zone, GHMC.

To
The Commissioner,
Hyderabad Disaster Response & Asset Protection Agency,
6th & 7th floor, Buddha Bhavan,
Secunderabad - 500003

Lr.No. 1527/TPS/Cir-20/SLPZ/GHMC/2025. Dt.25.11.2025.

Respected Sir,

Sub: GHMC – SLP – Cir 20- Town Planning Section – Representation filed by Sri Kasireddy Bhasker Reddy – Encroachment of open space in Anjaiah nagar, Gachibowli, Serilingampally - Submitted for further necessary action - Req –reg.

Ref: 1.Complaint petition of Janam Kosam rep by its president Sri Kasireddy Bhasker Reddy, Dt: 24.09.2024.
2.This office letter No.1527/TPS/Cir-20/SLPZ/GHMC/2024, Dt: 09.12.2024 & 21.01.2025 addressed to RDO, Rajendranagar.
3.Lr.No.F/115/2025,Dt:18.01.2025&Dt:23.01.2025 of RDO,Rajendranagar Rangareddy.
4.Building Permit Order vide File No.3/C20/04794/2020 in Permit No.3 /C20/09314/2020 Dt:01.09.2020.
5.Building Permit Order vide File No.3/C20/04795/2020 in Permit No.3 /C20/09315/2020 Dt:01.09.2020
6.Building Permit Order vide Permit No.398771/4420/GHMC/ 2024 in Application No.398771/GHMC/8307/2024 Dt:07.05.2024.
7.Building Permit Order vide Permit No. 397542/GHMC/8044/ 2024 in Application No.397542/4289/GHMC/2024 Dt:02.05.2024.
8.Note approval of the Commissioner Sir, GHMC in e-office vide No.369567.
9.Procgs.No.8/GHMC/TPS/HO/2007-25/1483 Date:16.09.2025
10. Revocation Orders of (4) building permissions U/s 450 of GHMC Act Dt:11.10.2025

*****

It is to submit that, Sri. Kasireddy Bhasker Reddy has filed a complaint regarding encroachment of the park place in the Anjaiah nagar, Gachibowli, Serilingampally circle-20, GHMC and requested to take action for removal



## అక్రమార్కులకు కొమ్ముగాస్తున్న శేరిలింగంపల్లి అధికారులు...

కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

శేరిలింగంపల్లి బల్దియా, రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని, శేరిలింగంపల్లి రెవెన్యూ, జిహెచ్ఎంసి వ్యవహారంలో ఇది మరింత అధికంగా చూస్తున్నానని, ఇక్కడ కంచనే చేనును మేయడం సర్వసాధారణమని 'జనంకోసం' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు. ప్రజా ప్రయోజనాల కోసం పరిరక్షించబడిన ఎంతో విలువైన భూమిని అక్రమార్కులకు మద్దతిస్తూ కబ్జారాయుళ్ల పాల్జేయడానికి ఇక్కడి అధికారులు గట్టిగా కృషి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అంజయ్య నగర్ పార్కులోని విలువైన ప్రభుత్వ భూమికి అక్రమ ధ్రువపత్రాలను రెవెన్యూ అధికారులు అందిస్తే... తామేమీ తక్కువ తినలేదని జిహెచ్ఎంసి అధికారులు ఏకంగా బహులంతస్తుల భవనాలకు అనుమతులను జారీ చేస్తూ దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్న చందాన్ని తలపిస్తున్నారని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి దుయ్యబట్టారు. ఇదే విషయమై తాను 2024 సెప్టెంబర్ లో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా వారు క్షేత్ర పర్యటన నిర్వహించి నివేదికను తయారు చేయడానికి 14 నెలలు పట్టడం శోచనీయమని ఆయన దుయ్యబట్టారు.

# అంజయ్యనగర్ అక్రమార్కుల పాపం పండినట్లే..

## అంతా తప్పుడు ధ్రువపత్రాలు... అక్రమ అనుమతులే...

- నిగ్గు తేల్చి హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన శేరిలింగంపల్లి ఉప కమిషనర్
- త్వరలోనే ప్రజలకు అందుబాటులో అంజయ్య నగర్ పార్కు స్థలం
- ఎట్టకేలకు ఫలించిన కసిరెడ్డి భగీరథ ప్రయత్నం...!

శేరిలింగంపల్లి, డిసెంబర్ 02 (జనంసాక్షి) :

అన్యాయం... అక్రమం... దౌర్జన్యం కొన్నినాళ్లే! వాపును చూసి బలుపు అనుకుంటే అది తగ్గిన మరుక్షణం ఊహలు పటాపంచలై వాస్తవాలు కళ్ళముందు సాక్షాత్కరించిన క్షణాన కొందరి పరిస్థితి అత్యంత దైన్యం. మరికొందరి పరిస్థితి వర్ణనాతీతం. ఇప్పుడు శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి అంజయ్య నగర్ ప్రాంత ప్రభుత్వ పార్కు స్థలం కబ్జాదారుల పరిస్థితి ఇంచుమించుగా ఇంతే అంటే అతిశయోక్తికాదు. ప్రజా ఆస్తులను కాజేస్తాం... రాత్రికి రాత్రి అడ్డంగా ఎదిగిపోతాం... రాజ్యాంగ వ్యవస్థలను, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని సమాంతర పోకడల ద్వారా అనధికార దురాగతాలకు పాల్పడతాం అని పగటి కలలు కనే వారికి అంజయ్య నగర్ పార్కు స్థలం కబ్జా వ్యవహారం కచ్చితంగా ఓ గుణపాఠం కానుంది...!

### అంతా తప్పుడు ధ్రువపత్రాలు... అక్రమ అనుమతులే...

శేరిలింగంపల్లి రెవెన్యూ, బల్దియ అధికారుల వ్యవహారం అనాదిగా వివాదాస్పదమే అన్నది శేరిలింగంపల్లిలో జగమెరిగిన సత్యం. మరో విధంగా చెప్పాలంటే నగరం పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులు కాలక్రమంలో తమ పనితీరు మార్చుకుంటూ ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తుండగా... శేరిలింగంపల్లి బల్దియా, రెవెన్యూ అధికారులు





మాత్రం అక్రమార్కుల పోషణ, తప్పుడు నిర్ణయాల విషయంలో మూస ధోరణిని అవలంబిస్తుండడంతో స్థానిక ప్రజలలో అధికారులపట్ల మరింత చులకన భావం ఏర్పడి ఆయా విభాగాల అధికారులు అంటేనే ప్రజలు ఏవగించుకునే స్థితికి చేరుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదని, ఇందుకు అనేక తార్కాణాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని చెప్పకనే చెప్పవచ్చు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ఖరీదైన ప్రాంతం. ఇక్కడి పరిసర ప్రాంతాలలో ఎక్కడ గజం స్థలం ముట్టుకున్నా కనీసం రెండులక్షల పైమాటే

### హైడ్రాకు శేరిలింగంపల్లి ఉప కమిషనర్ నివేదిక అందజేత...

ఎట్టకేలకు ప్రస్తుత శేరిలింగంపల్లి ఉప కమిషనర్ నవంబర్ 25వ తేదీన 'జనంకోసం' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు పై స్పందిస్తూ హైడ్రా కమిషనర్ కు నివేదికను అందజేయడం జరిగిందని, త్వరలోనే హైడ్రా కమిషనర్ అంజయ్య నగర్ పార్కు స్థలంపై తగిన చర్యలు చేపట్టి కబ్జారాయుళ్ల కోరలకు చిక్కిన పార్కు స్థలాన్ని స్వాధీనపరచుకొని తిరిగి పార్కుగా పునరుద్ధరించడం ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తారని ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.





అంటే ఎకరం దాదాపుగా 180 కోట్లు మార్కెట్ ధర పలుకుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ తరుణంలో అంజయ్య నగర్ బస్తీ పరిధిలోని సర్వే నెంబర్ 134, 135, 136 లో వున్న పార్కు స్థలంలో దాదాపు 1.20 ఎకరం ప్రభుత్వ భూమి ఉండగా సదరు విలువైన భూమిపై కన్నేసిన కొంతమంది అక్రమార్కులు తప్పుడు దృవపత్రాలు అక్రమాలకు, ఆక్రమణలకు తెరలేపి జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులను తమ హస్తగతం చేసుకొని వారి సహాయ సహకారాలతో తప్పుడు ధ్రువపత్రాలను పొంది జిహెచ్ఎంసి అధికారులనుండే ఏకంగా అనుమతులను పొందడం గమనార్హం. ఇక్కడితో ఆగని అక్రమార్కులు సదరు పార్కు స్థలంలో ఏకంగా కొన్ని బహులంతస్తుల భవనాలను నిర్మించి తమ గుత్తాధిపత్యంతో వాటిపై అజమాయిషీ ని చలాయిస్తుండడం విశేషం. సామాన్యుడు గూడు కోసం గంటెడు జాగాలో గుడిసె వేస్తే పీకి పారేసే అధికారులు వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకోరుల చెరల్లో చిక్కి బహులంతస్తుల భవనాలుగా మారుతుంటే పట్టనట్టుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ఇంటింటికి 5లక్షల బీమా.... సర్పంచ్ అభ్యర్థి ధీమా

- ఆడబిడ్డ పుడితే 5వేలు... పుస్తె మెట్టెలు..
- రంగారెడ్డి జిల్లా కొత్తపేటలో 15 హామీలతో సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టో
- బీమా హామీకే ఐదేళ్లలో 42.5 లక్షలు






**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** పల్లెపోరులో హామీలు హోరెత్తుతున్నాయి. గెలిపించండి. పథకాలు పొందండి అంటూ సర్పంచ్ అభ్యర్థులు ప్రకటిస్తున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టు కోకపోతే దిగిపోతాను అంటూ ప్రతినబూనుతున్నారు. రంగారెడ్డి జిల్లా కేశం పేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పసుల వనమ్మ నరసింహ యాదవ్ తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రతి ఇంటికి రూ5 లక్షల చొప్పున జీవిత బీమా చేస్తానని హామీ ఇచ్చారు ఆ గ్రామంలో 700 గడపలున్నాయి. ప్రతి ఇంటికి ఏడాదికి రూ.1200 ప్రీమియం అవుతుంది. ఈ లెక్కన ఏడాదికి రూ.8.40 లక్షలు. ఐదేళ్లకు రూ.42.5 లక్షలు అవుతుంది. ఈ ఒక్క హామే కాదు. మొత్తంగా 15 హామీలతో మేనిఫెస్టో ను రూపొందించి ప్రకటించారు. ఆడబిడ్డ పుడితే బంగారు తల్లి పథకం కింద రూ. 5 వేల ఫిక్స్ డిపాజిట్, ఆడబిడ్డ పెళ్లికి పుస్తెమేట్టెలు చేయిస్తానని, అబ్బాయి వివాహనికి రూ.5,116 ఇస్తానని మాటిచ్చారు. అలాగే ఊర్లో నెలకోసారి మెడికల్ క్యాంపు నిర్వహణ, శస్త్రచికిత్స అవసరం ఉన్నవారికి రూ.15 వేల ఆర్థికసాయం. ఇల్లు కట్టుకునేవారికి స్లాబ్ వేసుకునే సమయంలో రూ. రూ.21వేలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, బ్యాగులు, బూట్ల పంపిణీ, ఉన్నత చదువులకు ఆర్థిక సాయం, గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు, శివరాత్రి, శ్రీరామ నవమి, మొహరం సందర్భంగా ఊర్లో అన్నదానం. రంజాన్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు, గ్రామ భద్రత కోసం అన్ని వీధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, దహన సంస్కారాలకు రూ.10 వేలు, అంత్యక్రియల కోసం వైకుంఠ రథం వితరణ చేస్తానని ఆమె ప్రకటించారు..

# గ్రామాల్లో వేడెక్కిన పంచాయతీ పోరు ఒక్క అవకాశం ఇవ్వండి ప్లీజ్

- ఓటర్లకు గాలం వేసేందుకు అభ్యర్థుల పాట్లు
- నేడు నామినేషన్ ఉపసంహరణకు అవకాశం



**బొంరాస్ పేట, నవంబర్ 2 (జనం సాక్షి):** మండల పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. పంచాయితీ పోరులో ఎలాగైనా నెగ్గాలనే పట్టుదలతో ఓటర్లకు గాలం వేసే పనుల్లో అభ్యర్థులు నిమగ్నమయ్యారు.ఓటర్లను మచ్చిక చేసుకుంటూనే ఒక్క అవకాశం ఇవ్వండి సేవ చేసుకుంటానంటూ ప్రచారాన్ని ముమ్మరం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. పలు గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవి అధికార పార్టీ, ఉప సర్పంచ్ పదవి ప్రతిపక్ష పార్టీలు తీసుకొని ఒప్పందం చేసుకుంటున్నాయి. మరోవైపు ఓటర్ల జాబితాను తిరగేస్తూ అనుకూలంగా ఉన్న ఓట్లు ఎన్ని అని అంచనాలు వేసుకుంటున్నారు. తటస్థంగా ఉన్న ఓటర్లకు గాలం వేసి తమ వైపు తిప్పుకొని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.బుధవారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు గడువు ఎన్నికల కమిషన్ విధించడంతో గ్రామాల్లో ఒకే పార్టీ నుండి ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వచ్చిన వారిలో ఒకరిని ఉపసంహరించేందుకు మంతనాలు సాగుతున్నాయి. ఏదేమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని మండలం కావడంతో ఎక్కువ స్థానాలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ముందుకెళు తుండగా,తామేమి తక్కువ కాదంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎక్కువ స్థానాలను కైవసం చేసుకునేందుకు పోటీ పడుతున్నారు.

## ప్రశాంతంగా సర్పంచుల వార్డు సభ్యుల నామినేషన్లు ముగింపు

**నేడు నామినేషన్ల పరిశీలన కొనసాగింపు : మండల అభివృద్ధి అధికారి సంధ్య**

**మొయినాబాద్ :** మొయినాబాద్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలు 166 వార్డు సభ్యులు నామినేషన్లు పోలీసుల గట్టి భద్రతల మధ్య ప్రశాంతంగా సాగుతున్నాయని మండల అభివృద్ధి అధికారి సంధ్య తెలిపారు మంగళవారము రెండో ఫేస్ 19 గ్రామ పంచాయతీలలో సర్పంచ్లకు నామినేషన్లు వేశారని 166 వార్డు సభ్యులకు గాను ఇంతమంది నామినేషన్లు దాఖలు చేశారని ఆమె తెలిపారు మండలంలోని భద్రత దృష్ట్యా ఐదు క్లస్టర్ గా విభజించి ఎన్నికల నామినేషన్లు కొనసాగిస్తున్నట్లు ఆమె వివరించారు ఒకటవ క్లస్టర్ కింద కనకమామిడి అప్ప రెడ్డిగూడెం కేతిరెడ్డిపల్లి రెండవ క్లస్టర్ గా చిన్న మంగళారం మేడిపల్లి కొత్తూరు కూడా ఎలుక కూడా మూడవ క్లస్టర్ గా చందానగర్ రెడ్డిపల్లి మోత్కుపల్లి నాలుగవ క్లస్టర్ గా శ్రీ రామ్ నగర్ వెంకటాపూర్ నక్కలపల్లి తోలుకట్ట గ్రామాలు ఉన్నాయని ఆమె వివరించారు చివరిగా 5వ క్లస్టర్ బాకారం నాగిరెడ్డి కూడా ఖాసింహౌలి అమలాపురం గ్రామాలలో ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి పోలీసుల సహకారంతో తమ సిబ్బందితో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టుతున్నమని వివరించారు..

# చిగుళ్ల వ్యాధిని అశ్రద్ధ చేయొద్దు

**- పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొ.డా.సోనియా దత్తా**



ఖైరతాబాద్, డిసెంబర్ 02 (జనం సాక్షి) : చిగుళ్ల వ్యాధిని అశ్రద్ధ చేస్తే ప్రాణాలకే ప్రమాదం అని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా(ఎం. డి.ఎస్, పిహెచ్ డి) మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ చిగుళ్ల వ్యాధి వల్ల దంతాల నష్టం, మధుమేహం, గుండె జబ్బు లు, గర్భధారణలో సమస్యలు వంటి సాధారణ నోటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని అన్నా రు. నివారణ, చికిత్స కోసం ముందస్తుగా గుర్తించ డం ద్వారా దీర్ఘకాలిక సమస్యల ప్రమాదాన్ని గణ నీయంగా తగ్గిస్తుందని అన్నారు. ఆరోగ్యకరమైన చిగుళ్ళు బలమైన దంతాలకు పునాదని అన్నారు. లవంగం, వేప వంటి సహజ పదార్ధాలతో సమృద్ధి గా ఉన్న, ఐడీఏ గుర్తింపు పొందిన డాబర్ రెడ్ పేస్ట్ బ్యాక్టీరియాతో పోరాడుతుందని తెలిపారు.నోటి పరిశుభ్రతతో చిగుళ్లను మంచి స్థితిలో ఉంచడానికి సహాయ పడుతుందని తెలిపారు.

## మొదటి దశ ఎన్నికల నిర్వహణకు మెటీరియల్ గ్రామపంచాయతీ వార్డుల వారీగా సిక్రీ గేట్ చేయడమైనది

**ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) :** మొదటి దశ ఎన్నికలో భాగంగా గ్రామాల లో వార్డుల వారీగా మెటీరియల్ విభజించి ఎన్నికల ప్రెసిడెంట్ అధికారులకు సెక్రి గెట్ చేయడమైనది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల రైతు వేదికలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్. పంచాయతీ అధికారి హను మంతు రెడ్డి. గ్రామపంచాయతీలో వార్డుల వారీగా మెటీరియల్స్ విభజించి ఎన్నికల ప్రెసిడెంట్ అధికారులకు సిక్రీ గేట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు అదే విధంగా బుధవారం నాడు ఉపసంహ రించుకునే అభ్యర్థులు ఎవరైనా ఉంటే ఒంటిగంట లోపల ఉపసంహరించు కోవాలని తెలిపారు గంట ముందే మీ యెక్క ఉపాసవర్ణ నోటీస్ ఫామ్ ఫామ్ సెవెన్ అందించాలి. ఉపసంహరించుకునే వారు రిటర్నింగ్ అధికారికి రాతపూర్వకం గా ఫామ్ సేవన్ అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఎన్నికల సిబంది పాల్గొన్నారు.



## జిల్లా డీసీసీ అధ్యక్షులుగా జాదవ్ ధారసింగ్ నాయక్ నియామక పత్రం

**జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.**

**తాండూరు డిసెంబర్ 2(జనంసాక్షి) :** గాంధీ భవన్ లో మంగళవారంరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టీ పీసీసీ కార్యవర్గ సమావేశంలో పార్టీ ఏఐసిసి ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ల చేతుల మీదుగా వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా జాదవ్ ధారసింగ్ నాయక్. నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిగారు, ఏఐసీసీ కార్యదర్శి కార్యదర్శి సచిన్ సావంత్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలి

**మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్**




**మేడ్చల్ (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే ప్రమాదాలు జరుగుతాయని మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్ అన్నారు. మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలో పౌరుల ప్రయోజనం కొరకు ఏర్పాటు చేయబడినవని వాహనదారులు, కాలినడకన వెళ్లే వారికి ప్రమాదాలు జరగకుండా నిబంధనలు రూపొందించ బడ్డాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మధుసూదన్ విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యేందుకు ప్రొజెక్టర్ పై పలు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ పరశురాం, కళాశాల కరస్పాండెంట్ కమలాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవరాజ్, డైరెక్టర్లు గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు విద్యార్థులు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.


# పెద్ద షాపూర్ చెక్ పోస్ట్ వద్ద రోడ్డు ప్రమాదం



**రాజేంద్రనగర్,డిసెంబర్2(జనం సాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాన్ ఫేటల్ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం డిసెంబర్ 2న మదనపల్లి కొత్త తండాకు చెందిన వంకొడవత్ లక్ష్మి (35), గచ్చిబౌలి టోల్‌ప్లాజాలో హౌస్‌కీపింగ్‌గా పనిచేస్తోంది. ఉదయం 7 గంటలకు పనికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరిన ఆమె, ఉదయం 7.15 గంటలకు పెద్దషాపూర్ చెక్‌పోస్ట్ వద్ద రోడ్డును దాటుతున్న సమయంలో టిఎస్07జె డబ్ల్యూ 3708 బైక్ డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో లక్ష్మికి తలకు, రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, ఆమెను 108 అంబులెన్స్ ద్వారా శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్‌కు, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఎర్రగడ్డ ఇఎస్ఐ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతోంది. ఫిర్యాదుపై శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిమ్స్‌కు డా.ఎం.ఎ.పాటిల్ వీల్‌చైర్ల వితరణ

**- తన తండ్రి అప్పారావు పాటిల్ జ్ఞాపకార్థంగా అందజేత**



ఖైరతాబాద్, డిసెంబర్ 02 (జనం సాక్షి) : నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోని మైక్రోబ యాలజీ విభాగానికి చెందిన డా.ఎం.ఎ.పాటిల్, తన తండ్రి లేట్ అప్పారావు పాటిల్ జ్ఞాపకార్థంగా ఆసుపత్రికి వీల్ చైర్లు విరాళంగా ఇచ్చారు. నిమ్స్ డైరెక్టర్ ప్రొ.నగరి బీరప్ప డా.పాటిల్ దాతృత్వాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు రోగుల సౌకర్యాలను మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, ఆర్.ఎం.ఓ డా.సల్మాన్ పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్ పనులను శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, డిసెంబర్ 2 (జనంసాక్షి):** మచ్చ బొల్లారం డివిజన్ మల్లారెడ్డి కాలనీలో తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు 100 మిల్లీమీటర్ల డక్టైల్ ఐరన్ పైప్‌లైన్ అమరిక పనులు మంగళవారం కార్పొరేటర్ రాజ్ జేతేందర్‌నాథ్ శంకుస్థాపన చేశారు. సుమారు 250 మీటర్ల పొడవున పైప్‌లైన్ వేసేందుకు రూ.9 లక్షల నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కాలనీలో నెలకొన్న నీటి ఒత్తిడి సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు, మురళీధర్, దీపక్, హరివర్ధన్, నాగిరెడ్డి, రాజశేఖర్, మురళి, రాకేష్, చందు, శ్రీనివాస్, వెంకటేష్, అర్జున్, సురేష్, శ్రీకాంత్, మూర్తి, జావీద్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్‌రెడ్డి, మల్లికార్జున్, స్వామి తదితరులూ హాజరయ్యారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన బొండాడ చైర్మన్ రాఘవేంద్రరావు



**కాప్రా, డిసెంబర్ 2 (జనం సాక్షి ) :** నిత్యం వీధులను అద్దంల తీర్చిదిద్దే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ గ్రూప్ చైర్మన్ బొండాడ రాఘవేంద్రరావు అన్నారు. బొండాడ గ్రూప్ ఆధ్వర్యంలో కుషాయిగూడ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను మంగళవారం ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవి అని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొండాడ గ్రూప్ సీఈఓ రేర్ అడ్మిరల్ శ్రీనివాస్, చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ సత్యనారాయణ, గురురాజ్, కుమార్ తదితర ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనాథ్ ను సన్మానించిన హైమారెడ్డి



**శామీర్ పేట్ ( జనం సాక్షి)**దేశంలోనే ఉత్తమమైన పోలీస్ స్టేషన్స్ లో భాగంగా కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ పరిధిలో మేడ్చల్ జిల్లా శామీర్పేట్ పోలీస్ స్టేషన్ జాతీయ స్థాయిలో 7వ స్థానం మరియు తెలంగాణాలో 1వ స్థానంలో నిలవడం గర్వంగా ఉందని హైమారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మహిళా శక్తి మై వాయిస్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు హెూదాలో, శామీర్పేట్ పోలీస్ శాఖ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మూడో వార్డు సభ్యుని గా అవకాశం ఇవ్వండి

## మహమ్మద్ షాహిద్



**యాచారం,డిసెంబర్ 2(జనం సాక్షి)** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామపంచాయతీ నుండి స్థానిక సంస్థల ఎలక్షన్ లో భాగంగా మూడో వార్డు సభ్యునిగా పోటీ చేస్తున్నానని మహమ్మద్ షాహిద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి ఓటేద్దాం అభివృద్ధికి తోడ్పడుదాం అంటూ వార్డులో ముమ్మరంగా తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయడం అవకాశం కల్పించాలని కోరారు, వార్డు లోని యువకులు, మహిళలు, పెద్దలు ,ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని కోరారు,

## జడ్పిహెచ్‌ఎస్ కోహెడ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 2(జనం సాక్షి)** జడ్పిహెచ్‌ఎస్ కోహెడ పాఠశాలలో తిరుపతి బాయ్ ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం విజయకుమార్ మరియు బన్సీలాల్ ల సహకారంతో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ విధులు మరియు బాధ్యతలు తెలిపేలా నిజమైన ఎన్నికలు ఎలా ఉంటాయో చక్కగా అవగాహన కలిగించారు ఇందులో సర్పంచ్ గా పోటీ చేసిన విద్యార్థి డీ కార్తీక్ గెలుపు పొందారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి , జగదీశ్వ ర చారి ,కొండయ్య , అమర్ సింగ్ , ఆర్ డి చంద్రమోహన్ ,గణేష్ , జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్, రికార్డు అసిస్టెంట్ యాదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

## జనహృదయ నేత అభిబ్ లాలకు జన్మదిన శుభాకాంక్షలు



**తాండూరు డిసెంబర్ 2(జనంసాక్షి)**జనహృదయ నేత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బీవీజీ ఫౌండేషన్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తాండూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అభిబ్ లాల జన్మదిన వేడుకల్లో అందుబాటులో లేనందున మంగళవారంతాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బీవీజీ ఫౌండేషన్ అధినేతడాక్టర్ సంపత్ కుమార్ ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిఆకాంక్షించారు. పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో తాండూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోర్వర్ నగేష్,యువ నాయకులు లక్ష్మీనారా యణ బుప్, శ్రీకాంత్ రెడ్డి,వల్లి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వా నన్ను ఆశీర్వదించు

### కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి పట్లూరి హైమావతి



కేశంపేట, డిసెంబర్ 2(జనం సాక్షి ) : అవ్వ నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ మద్దతుతో బరిలో జరిగిన సర్పంచ్ అభ్యర్థి పట్లూరి హైమావతి జగదీశ్వర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో 3,4 వార్డుల్లో హైమావతి జగదీశ్వర్ తన మద్దతుదారులతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు. తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గత 50 సంవత్సరాలగా తమ మామ అయిన కీర్తిశేషులు పట్లూరి శివలింగప్ప, తన భర్త పట్లూరి జగదీశ్వర్ సర్పంచులు గా గ్రామానికి చేసిన సేవలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఆయా వార్డుల్లో హైమావతికి ప్రజలు నీరాజనం పలికారు. సర్పంచ్ ఎన్నికల్లో తనని గెలిపిస్తే నాయకురాలిగా కాకుండా ప్రజా సేవకురాలిగా పనిచేస్తానని హైమావతి అన్నారు.

## బాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో హెూమం, బలిహరణం



**అల్వాల్, డిసెంబర్2 (జనంసాక్షి):**బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం హెూమం, బలిహరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి జన్మదినం పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బలిహరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమానికి కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సత్కరించిన ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు నిమ్మ సుమతి, శారద, వెంకటరామిరెడ్డి, బాలకృష్ణ, రవి, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోట్లచెల్క గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవం

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి. కవిత చందర్



**దోమ డిసెంబర్ 02 జనం సాక్షి.**సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోట్లచెల్క పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి పాత్లావత్ కవిత / చందర్ కి మరియు ఉప సర్పంచ్ గా అంగౌత్ బిక్యా కి గ్రామ పెద్దలు మరియు యువకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, ఎన్నికలు అవసరం లేకుండా స్వచ్ఛందంగా సర్పంచ్ గా ఎంపిక చేయడంతో పాటు 8 మంది వార్డు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఈ ఏకగ్రీవానికి సహకరించిన గోట్లచెల్క గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.....

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి



**బొంరాస్ పేట, డిసెంబర్ 2 (జనం సాక్షి):**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఏడిఏ శంకర్ రాథోడ్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులకుసూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఏర్పుమల్ల ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు.రైతులు కొనుగోలు కేంద్రానికి వరి ధాన్యం తీసుకొచ్చేటప్పుడు 12 నుండి 15% వరకు తేమ ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ధాన్యం ఆరబెట్టుకొని దుమ్ము,ధూళీ లేకుండా తీసుకురావాల న్నారు.రైతులకు గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.ఆయన వెంట క్లస్టర్ ఏఈవో శైలజ,కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కవిత,లలిత,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కనకమామిడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### కనకమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మర్రి గీత రవీందర్ రెడ్డి



**మొయినాబాద్: జనం సాక్షి డిసెంబర్ 02** కనకమామిడి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తనను సర్పంచ్ గెలిపించాలని కనకమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మర్రి గీత రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ.. తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను గ్రామస్థులందరికి అందే విధంగా కృషి చేస్తానని చెబుతున్నారు. గ్రామంలోని యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానవి. పేర్కొన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కరించేందుకు పని చేస్తానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామ రూపురేఖలు మారుస్తానని చెప్పారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సేవ చేస్తా

- మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి
- చౌదర్ పల్లి సర్పంచ్ అభ్యర్థి దుడ్డు పావని కృష్ణయ్య,ను అఖండ మెజార్టీతో గెలిపించగలరు



**తలకొండపల్లి నవంబర్ 02(జనంసాక్షి):** చౌదర్ పల్లి గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు సేవ చేయడానికి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని,మంచి మనసుతో తమను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని దుడ్డు పావని కృష్ణయ్య పేర్కొన్నారు.మంగళవారం చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్,గా నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రియమైన చౌదర్ పల్లి ప్రజలందరికీ తెలియజేస్తున్నాను.ఒక్క అవకాశం ఇవ్వండి,గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాను,ఎల్లవేళలా మీ కష్టసుఖాలల్లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ,మన గ్రామ అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పనకు నా వంతుగా కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ,ఈ కష్టకాలంలో అండగా నిలుస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.సహృదయంతో గ్రామ పెద్దలు,అక్కా చెల్లెలు, అన్నదమ్ములు, అన్ని కులమతాలకు,పార్టీలకు అతీతంగా,నాకు అండగా నిలబడి నిండు మనసుతో తమను ఆశీర్వదించాలని కోరారు.డిసెంబర్ 14,న జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటు దుడ్డు పావని కృష్ణయ్య,అనే నాకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి,చంద్రయ్య,మల్లమ్మ,యువ నాయకులు రవి కిరణ్ రెడ్డి,నరసింహ గౌడ్,బాల్ జంగయ్య,శేఖర్,సొంటే రమేష్,తిర్మణి శేఖర్ గౌడ్,బండారి శ్రీను,సత్తయ్య,కృష్ణయ్య,నరేష్ గౌడ్,జాజాల ఆంజనేయులు,తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ధ్వజారోహణం



**తలకొండపల్లి డిసెంబర్ 02(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి కనుల పండువగా ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని పండితులు శ్రీనివాస శర్మ సమక్షంలో తౌడోజు చంద్రకళ శ్రీనివాస చారి దంపతులు కూర్చొని వేద పండితుల మంత్రోచరణల మధ్యన ఘనంగా స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దెల శ్యాంసుందర్ రెడ్డి,ఆలయ కమిటీ డైరెక్టర్లు తిక్కల యాదయ్య,స్వామి గౌడ్,జంగయ్య,కాకి శివ,నాయకులు శ్రవణ్ కుమార్ రెడ్డి, జంగారెడ్డి, తిక్కల కృష్ణ,సైదులు,జంగిలి,తదితరులు ఉన్నారు.

# ముగిసిన రెండో విడత సర్పంచ్ నామినేషన్ల ఘట్టం



**తలకొండపల్లి డిసెంబర్ 02(జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు.మండలంలో 32 గ్రామాల్లో సర్పంచ్ పదవికి 205 నామినేషన్లు,272 వార్డు సభ్యులకు 740 నామినేషన్లు అందినట్లు ఎంపీడీవో శ్రీకాంత్ పేర్కొన్నారు.సర్పంచ్ అభ్యర్థులుగా అంతారంలో 3,బల్సుల పల్లి తాండ లో 1,చంద్రధన లో 8,చీపునుంతల లో 9,చెన్నారం లో 7,చౌదర్ పల్లి లో 5,చుక్కాపూర్ లో 10 దేవుని పడకల్ లో 3,గడ్డమీది తండా లో 6,గర్విపల్లి లో 5,గట్టు ఇప్పలపల్లి లో 15,హర్యా నాయక్ తండాలో 9,జంగారెడ్డి పల్లిలో 6,జూలపల్లి లో 4, ఖానాపూర్ లో 11,కోరింత కుంట తండా లో 4,లింగరావుపల్లి లో 10,మాదాయ పల్లి లో 9,మెదక్ పల్లి లో 7,పడకల్ లో 5,పడమటి తండా లో 4 పాతకోట తాండ లో 4,పెద్దూరు తండా లో 3,పూల్ సింగ్ తండాలో 3,రాంపూర్ లో 5,తలకొండపల్లి లో 9,తుమ్మలకుంట తండా లో 9,వీరన్న పల్లి లో 6,వెల్జాల్ లో 6,వెంకటాపూర్ లో 4,వెంకటాపూర్ తండా లో 5,వెంకట్రావుపేట లో 10, చొప్పున మొత్తం 205 నామినేషన్లు అందినట్లు ఎంపీడీవో శ్రీకాంత్ తెలిపారు.బల్సుల పల్లి తండాలో సర్పంచ్ పదవికి ఒకే నామినేషన్ దాఖలు చేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

## పైలెట్ రోహిత్ రెడ్డి మతిభ్రమించి మాటలు మనుకోవాలి.

**తాండూరు డిసెంబర్ 2(జనంసాక్షి) :**మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మతిభ్రమించి మాటలు మనుకోవాలని డిసిసిబి వైస్ చైర్మన్ రవిగౌడ్ పేర్కొన్నారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి వైస్ చైర్మన్ రవిగౌడ్.మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ పైలెట్ రోహిత్ వాఖ్యలు అసత్య వాఖ్యలు మానుకోవాలని అన్నారు. మా ఎమ్మెల్యే అబద్ధపు మాటలకు ఆమడ దూరం ఉంటారన్నారు..బిఆర్ ఎస్ పార్టీ లో నాయకత్యలోఫం ఉందన్నారు. పైలెట్ మతిభ్రమించి మాటలు మానుకోవాలన్నారు.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు దౌర్జన్యం మానుకోవాలని సూచించారు.రౌడీ ముఖలతో విచ్చలవిడిగా అరచాకలు చేసారని విమర్శించారు. పైలెట్ లేనిపోని ఆరోపనలు మానుకోవాలని,బిఆర్ ఎస్ పాలనలో ప్రజలకు ఇళ్లు ఇచ్చిన పాపనపోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక అబివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో జరిగే అబివృద్ధి చూసి ఓర్వలేక నే లేనిపోని ఆరిపనలు చేస్తున్నారు.

# చిన్నారిపై విరుచుకుపడ్డ వీధి కుక్కలు

- హయత్‌నగర్‌లోని శివగంగా కాలనీలో దారుణం
- భయాందోళనకు గురైన స్థానికులు



**హయత్‌నగర్, డిసెంబర్ 2 (జనంసాక్షి) :** హయత్‌నగర్ మన్సూరాబాద్ డివిజన్‌లోని శివగంగా కాలనీలో మంగళవారం ఉదయం జరిగిన ఒక దారుణ ఘటన ప్రజల మనసులను కలచివేసింది. సుమారు 7 నుంచి 8 గంటల మధ్య, నిరుపేద కుటుంబానికి చెందిన 8 ఏళ్ల బాలుడు ప్రేమ్‌చంద్ (చింటూ)పై వీధికుక్కలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డాయి. బాలుడికి మాటలు రాకపోవడంతో, ఆ దాడిని ఎదుర్కోలేక ఏడుస్తూ నొప్పితో విలవిలలాడాడు. కుక్కలు అతడి శరీరంపై కాటేసి, గాయాలు చేశాయి. ఈ ఘటనతో కాలనీవాసులు భయభ్రాంతులయ్యారు. ఘటనా స్థలంలోనే ఉన్న స్థానికుడు శ్రీనివాస్ సమయస్ఫూర్తితో స్పందించాడు. కుక్కలు ఏదో పిక్కు తింటున్నట్లు గమనించి, వెంటనే కర్ర తీసుకుని వాటిని వెనక్కి నెట్టి బాలుడిని కాపాడాడు. లేకపోతే పరిస్థితి మరింత దిగజారి ఉండేదని కాలనీవాసులు చెబుతున్నారు. బాలుడి తల్లిదండ్రులు తిరుపతిరావు, చంద్రకళ ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వారు నిరుపేదలు కావడంతో, ఆస్పత్రి ఖర్చులు భరించలేక ఆవేదన చెందుతున్నారు.

సమాచారం అందుకున్న వెంటనే స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడి పరిస్థితిని పరిశీలించి, తక్షణమే 108 అంబులెన్స్ సహాయంతో అతడిని నల్లకుంట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి, యాంటీ-రాబీస్ ఇంజెక్షన్ ఇచ్చారు. అదనంగా, కార్పొరేటర్ తన వంతుగా రూ. 10,000 ఆర్థిక సాయం అందజేసి, కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "వీధికుక్కల సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. స్టెరల్కైజేషన్ చేసిన కుక్కలు కూడా పిచ్చిగా ప్రవర్తిస్తున్నాయి. వెటర్నరీ సిబ్బంది 'స్టెరైజ్ అయినవి తీసుకెళ్లమ' అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు. కాలనీవాసులు పదేపదే ఫిర్యాదు చేసినా, అధికారులు పట్టించుకోవడం లేదు. ఇలాంటి నిర్లక్ష్యం వల్లే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. వెంటనే పిచ్చి కుక్కలను, దూకుడు కుక్కలను గుర్తించి తొలగించాలి" అని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ సమస్యకు మూల కారణాలను కూడా ఆయన వివరించారు. "ప్రజలు చెత్తను రోడ్డుపైనా, ఖాళీ స్థలాల్లోనూ కవర్లలో కట్టి పడేయడం వల్ల కుక్కలు చెడ్డ పదార్థాలు తిని వికృతంగా మారుతున్నాయి. స్వచ్ఛ్ ఆటోలు రోజూ వస్తున్నప్పటికీ, ప్రజలు బాధ్యతావంతంగా చెత్తను అందజేయాలి. లేకపోతే ఇలాంటి ఘటనలు మరిన్ని జరుగుతాయి" అని హెచ్చరించారు. కుక్కల ప్రేమికులు, ఎన్జీవోలపైనా ఆయన విమర్శలు గుప్పించారు. "కుక్కలను కాపాడాలనే తపనతో కొత్త నియమాలు తేవడం కంటే, ముందు మనుషుల ప్రాణాలను కాపాడే విధానాలు అమలు చేయాలి. ఎన్జీవోలు ఈ దిశగా ముందుకు రావాలి" అని విజ్ఞప్తి చేశారు. ఘటనపై తక్షణ స్పందన కోసం కార్పొరేటర్ జీహెచ్ఎంసీ మేయర్, కమిషనర్, ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్, వెటర్నరీ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందజేశారు. "ప్రభుత్వం, జీహెచ్ఎంసీ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి. పూర్తి వైద్య సేవలు అందించాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో కాలనీవాసులు వీధికుక్కల సమస్యపై మరింత అప్రమత్తమవుతున్నారు. అధికారులు ఇప్పుడ్కెనా సమస్యను సీరియస్‌గా తీసుకుని పరిష్కార మార్గాలు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

